REGD. NO. A 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 4-8-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 31



భారత తాత్కాలిక రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేస్తున్న ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ. ప్రమాణం చేయిస్తున్నవారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా.

## హైదరాబాదు లేఖ

★ స్వతంత్ర-కమ్యూనిస్టుపార్టీలమధ్య ఏర్పాటు?
మూడుజిల్లాలకు సంబంధించి మంతనాలు?
★ మంత్రి లక్ష్మణ్‌పై ప్రగడ కోటయ్య ఆరోపణలు
★ తెలంగాణాలో స్వతంత్రపార్టీ:రంగా సంచారం
★ గాంధీభవనంనుండి ఇంగ్లీషు దినపత్రిక?

రానున్న జనరల్ ఎన్నికలలో, ఏరాష్ట్రం సంగతెలాగున్నా, ఆంధ్రకు సంబంధించినంత వరకు, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీలమధ్య ఎన్నికల ఏర్పాటు జరిగేసూచన లెక్కువగా కనిపిస్తున్నాయి.

కమ్యూనిస్టు అగ్రనాయకులు పైకి అదు నూరైనా, అభివృద్ధినిరోధక పక్షమైన స్వతంత్రపార్టీతో గాని, మతతత్వం జనసంఘంతో గాని ఎలాంటి ఎన్నికల ఏర్పాటు వుండదని అంటున్నా, స్థానిక పరిస్థితులు, కక్షరాజకీయాలదృష్ట్యా, రాష్ట్రస్థాయిలో, అడీకదరనిచో ఏజిల్లాకాజిల్లాస్థాయిలో ఎన్నికల ఏర్పాటు కమ్యూనిస్టు స్వతంత్ర పార్టీలమధ్య రూపొందే అవకాశాలు, సూచనలు హెచ్చుగా గోచరిస్తున్నాయి.

కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంకూడా, ఎన్నికల ఏర్పాటుకు సంబంధించిన విషయాలను జిల్లాస్థాయిలో జిల్లాపార్టీలు నిర్ణయించుకోడానికి సుముఖంగానే వున్నది. అటు స్వతంత్రపార్టీకూడా, రాజ్యాధికారం కేవలం కాంగ్రెసుకు 'గుత్తాధికారం' కాకుండుటకై కాంగ్రెసును ఓడించాలనే కాంక్షతో యే యితర పక్షాలతోనైనాసరే ఎన్నికల ఏర్పాటుకు పార్టీనాయకత్వం అనుమతిస్తూనే ఉన్నది.

ఎన్నికల ఒప్పందానికి ఎన్నికల ఏర్పాటుకు నిర్దిష్టమైన రాజకీయ తారతమ్యం లేకపోలేదు. అది రాజకీయశాస్త్ర పారంగతుల స్థాయిలో అర్థంచేసుకోగల్గే తారతమ్యమే గాని, సామాన్య మానవునిదృష్టిలో, ఎన్నికలకుముందు, ఆ రెంటిమధ్య తారతమ్యం కుండకపోవచ్చును.

ఏదిఏమైనా, ఇంత్తైమీద కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఉత్తరం, దక్షిణాన్నైనా కమ్యూనిస్టు స్వతంత్రపార్టీలు దగ్గరకువస్తున్నాయన్నమాట.

1962 ఫిబ్రవరిలో జరుగనున్న అస్పష్ట గ్రహణాలను ఫలితాలకు, ఆంధ్రకేనాటి సంబంధించినంతవరకు కేవలం ఇదో కథన్నారి.

గుంటూరుజిల్లాకు సంబంధించినంతవరకు, కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీలమధ్య దాదాపు ఎన్నికలఏర్పాటు కుదిరినట్లే విశ్వసనీయంగా వినవస్తున్నది.

ఈ ఏర్పాటు ప్రకారం మొత్తం జిల్లాలోని 25 అసెంబ్లీ స్థానాలలో, మూడు పార్లమెంటుస్థానాలలో స్వతంత్ర పార్టీకి 12 అసెంబ్లీసీట్లు, 2 పార్లమెంటు సీట్లున్నా; కమ్యూనిస్టుపార్టీకి 13 అసెంబ్లీసీట్లు, 1 పార్లమెంటుస్థానమును ఉంచుకొని, ఒకరి సీట్లలో మరొకరు బలపరచుకుంటూ కాంగ్రెసు పతనాన్ని కోరుకోవాలని వారి ఆకాంక్ష.

స్వతంత్రపార్టీకి లభించే 12 అసెంబ్లీ నియోజకవర్గాలలోను హెచ్చుగా తెనాలి, ఒంగోలు పార్లమెంటు సీట్లకు సంబంధించిన అసెంబ్లీ నియోజకవర్గాలు వుంటాయని తెలుస్తోంది. ఈ పార్లమెంటుసీట్లు రెండింటిలోను స్వతంత్ర అభ్యర్థులే ఉండేసూచనలు కనిపిస్తున్నాయి. ఇకపోతే కమ్యూనిస్టులు మాగాణాన్ని స్వతంత్రులకు వదలుకొని, స్వతంత్రుల బలంతో మెట్టప్రాంతాలలో బలపడాలనే దూరదృష్టితో, సీట్లుకోరుకుంటున్నారు. గుంటూరు పార్లమెంటుసీటు కమ్యూనిస్టులకే నట. పోతే కేవల్ల నియోజకవర్గాలు కలసిన బందరు పార్లమెంటుసీటులో కమ్యూనిస్టులే స్వతంత్రులు బలపరచవచ్చును.

పై విషయాల ప్రాతిపదికపై గుంటూరు జిల్లాలో జనాంతిక మంతనాలు ప్రారంభమైనాయి.

మద్రాసులో ఈవారం జరిగిన స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు సమావేశంలో పైవిషయంకూడా స్థూలంగా చర్చించబడ్డాయనీ, పార్టీ ఎన్నికల ఎత్తుగడల కార్యాచరణ (కాంగ్రెసును నిర్మూలించటం, తేజా కేవలం బలహీనపరచటం) దృష్టిలో పెట్టుకొని రాష్ట్రస్థాయిలో పార్టీ నాయకత్వం ఈ ఎన్నికల ఎత్తుగడ నిర్ణయించుకోవాలని అభిప్రాయపడినట.

గుంటూరు జిల్లాలోవలెనే శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోకూడా అప్పన్న బృందం మరో ఎత్తుగడకు దిగింది. ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటితో సరసంగా నడుచుకుంటూ, కమ్యూనిస్టులతోకూడా ఏర్పాటు చేసుకోదామనుకొన్నారట. ఈ మూడుజిల్లాల మంతనాలు ఒక దారికి వచ్చినప్పటికీ, యితర జిల్లాల విషయం ఆలోచిస్తారని తెలుస్తోంది.

## కాంగ్రెస్‌లో చేనేత చీలికలు

కాంగ్రెస్‌లో, అందునా ముఖ్యమంత్రి వర్గంలో ఉంటున్న ఆంధ్ర, తెలంగాణా చేనేత నాయకులు కొండాలక్ష్మణ్, ప్రగడ కోటయ్యల చీలికలు రగడకొచ్చాయి.

ఆంధ్ర తెలంగాణా చేనేత సహకార సంఘాల సంఘానికి, ఆంధ్రసంఘంపై ఆరోపణల విచారణకు మంత్రి లక్ష్మణ్ ఉద్యుక్తులుకాగా, ముఖ్యమంత్రి మెదలు నిరిపించి వ్యవహారమంతా 'శీతలపేటిక'లో వుంచుటకనుగుణ్యంగా శ్రీ పిడతల రంగారెడ్డి చేతిలో పెట్టారు. కాని నాయకులిరువురిమధ్య వున్న వివాదం శీతలపేటికలో ఉంచటం ఎవ్వరితరం? గవర్నర్‌కు శాసనసభలో అభినందన తీర్మానంపై జరిగిన చర్చను పురస్కరించుకొని శ్రీ ప్రగడ కోటయ్య మంత్రి లక్ష్మణ్‌పై పక్షపాతము, బంధుప్రీతి, అవినీతి, అవినీతి పోషణము, ధనదుర్వినియోగంలాంటి నిర్దిష్టమైన ఆరోపణలను అసెంబ్లీలోనే బహిరంగంగా చేశారు. శ్రీ కోటయ్య ఆరోపణల సారాంశం:

—కొరవ 12-వ పేజీలో,

## శ్రీ యు. కృష్ణరావు మృతి

మద్రాసు శాసనసభ స్పీకరు శ్రీ యు. కృష్ణరావు 3 తేది ఉదయం దివంగతులైనారు. వీరు కొంతకాలంగా జబ్బుతో, పడకమీదనే వున్నారు. వీరి వయస్సు 60సంవత్సరాలు.

శ్రీ కృష్ణరావు 1952 లో శ్రీ రాజాజీ మంత్రివర్గంలో మంత్రిగాను, అంతకుముందు మద్రాసు కార్పొరేషన్ మేయరుగాను పనిజేసిన ప్రముఖుడు.

... నిర్మల ...

కాఫీపొడి - కాఫీగింజలు

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రాము్లు | రూ. 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రాము్లు | 3—00 |
| హొటలు కాఫీపొడి | 400 గ్రాము్లు | 2—75 |

ప్యాకింగు : 400; 200; 100; 50 గ్రాముల్లో దొరకును.


| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | రూ. 5—40 |
| ,, "A" బద్ద ,, | 1 కిలో | 5—10 |
| రోబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |

పై ధరలపైన సేల్సుటాక్సులేదు - వ్యాపారస్తులకు మంచికమీషను.

గ్రాము : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు




## ● సంప్రతింపులేకాని యుద్ధం వద్దనేవద్దు - ఇది ప్రపంచపౌరుని నినాదంకావాలని శ్రీ రస్సెల్
## ● బిజర్టాలో ఫ్రెంచినియంత నగ్నస్వరూపం
## ● బ్రిటిష్‌వారి మర్మం తెలుసుకోవడం అసాధ్యం

ఈ ప్రపంచం ఏమైపోతుంది? ఉభయ పక్షాల ముఖ్యులు పైశాచ్య ప్రలోభంతో భాషిస్తున్నారు. 'మేము శాంతినిగోరి చల్లగా మాట్లాడుతున్నాం గాని మా 'విశ్వరూపం' చూపితే మీరాగలేరు' అని రష్యన్లన్నారు. 'మాలో మాకు విభేదాలున్నందువల్ల మీకు లొంగిపోతామని భావిస్తున్నారా? ఎన్నటికీ అట్లా పొరపడకండి' అని అమెరికా ప్రముఖ లీడర్లన్నారు.


బెర్ట్రాండ్ రస్సెల్

ఈ పరిస్థితిని వర్ణిస్తూ, అందుకై అమితంగా చింతిస్తూ లోకమాన్యుడైన తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ఇట్లా చెప్పెను: 'ఉభయపక్షాల రాజ్యాలవారు ఒకర్నొకరు వికటించుగా తిట్టిపోసుకుంటూ, అణ్వస్త్ర మహాయుద్ధానికి ప్రణాళికాప్రాయాన్ని సిద్ధంచేస్తున్నారు; కట్టుబట్టి వారిపని చేస్తున్నారు. దీనిని ఖండిస్తూ అశేష ప్రపంచ ప్రజానీకం ఎలుగెత్తి చాటవలెను. సమయం ఇప్పటికే మించిపోతున్నది. ఇరువైపులవుండే ప్రజాకోటికి తమతమ రాజ్యాలవలంబించే ఈ తంత్రం సరిగా తెలిసినట్లులేదు. పశ్చిమ ప్రపంచంలో ఒక పెద్దభాగం యూరప్ పూర్తిగానూ, ఉత్తరఅమెరికా ప్రాంతం అణ్వస్త్రయుద్ధంలో మందుకైనా మిగలవు.'

రస్సెల్ ఇంకా ఇట్లా చెప్పెను: 'అణ్వస్త్ర యుద్ధంలో తమ పక్షానికి విజయం తథ్యమని ఉభయపక్షాల వైపునుంచి ప్రకటనలనేకం వెల్వడినవి. ఇది కేవలం అర్థంలేనిమాట. అట్టి ప్రకటనలు చేసేవారికి ఇంతమాత్రం తెలిసివుండవలసినది. తెలియకపోతే అది మహా అపరాధం. ఇట్టి తెలివితక్కువతనం ప్రకటించడానికి అమితమైన అపకారి; క్షణంలో లోకనాశనం గావించగల మహామారి. ఈ పోకడనే సాగితే, ఈసంవత్సరం గడిచేలోపుగా మనమందరం చచ్చి ఊరుకుంటాము. నీవు, నీభార్య, (లేక నీభర్త), నీస్నేహితులు, నీ ఇరుగుపొరుగంతా నీ దేశంలోని జనాభా అంతా చచ్చిపడి వుంటారు. ఇక కొలదివారాలలో ప్రతిష్టంభన రాగలదు. ఆ సమయంలోనే నీవు ఇందు విషయమై ఏమీచేయలేకపోతే, నీవు రాబోవు ప్రమాదమునకు బాధ్యుడవు కాగలవు. నీకు కావలసిన వారినందర్నీ చంపుకునే ఒప్పందానికి నీవు కట్టుబడి పోయినట్లవుతుంది.'

అటువంటప్పుడు ప్రజల కర్తవ్యమేమిటి? రస్సెల్: 'పెద్దపోకడ పోకుండా ప్రభుత్వాలను ఆపుచేయవచ్చును. కాని ఇందుకై దేశదేశాలలోని బుద్ధిమంతులైన స్త్రీలు, పురుషులు పూనుకోవలెను. సమయం దాటిపోతున్నది. ఇప్పుడు కాకపోతే యిక తర్వాత ఏం చేసినా లాభంలేదు. మనం గట్టిగా తెలియజేయవలసిన విషయం ఒకటే. బెర్లిన్ విషయమైగానీ, మరొక విషయమైగానీ వచ్చే తగాదా సంప్రదింపులవల్ల వుభయపక్షాలు పరిష్కరించుకోవలసిందే గాని యుద్ధం ద్వారా కాదు; అణ్వస్త్రయుగంలో యుద్ధం వస్తే, యుద్ధోన్మాదులకైనా కావలసిందేమీ మిగలదు. అందువలన ప్రపంచ ప్రజానీకమంతా ఒక్కపెట్టున నినదించవలెను—సంప్రదింపులే కాని యుద్ధం వద్దనేవద్దు. లేశమైనా హేతువాదం, కారుణ్యభావం కొరవడి—కడ మరల ప్రజాకోటి భవితవ్యాన్ని హస్తగతం చేసుకొని వున్నవారి మానసములలో, హృదయాంతరాళములలో కలిగేటట్లు చేయడానికి ఈ మహావిపత్సమయంలో ప్రయత్నించడం, ప్రపంచపౌరుడా, నీ విధియైయున్నది.'

89 ఏండ్ల యువకుడైన ఈ తత్వవేత్త ఆగస్టు 6 వ అణ్వస్త్రనిరాకరణ ప్రదర్శనాన్ని బ్రహ్మాండంగా లండన్లో జరిపించవలెనని సమకట్టినాడు. హిరోషిమామీద ప్రథమంగా ఆటంబాంబు అగ్ని వర్షించింది ఆగస్టు 6 వ తేదీననే.

రస్సెల్ యిదివరకే ఒక మహోద్యమానికి సత్యాగ్రహసారథిగా వున్నాడు. ఇతరులతో ప్రమేయంలేకుండా బ్రిటన్ తన అణ్వస్త్రాలను నిర్మూలించి, ప్రపంచానికి ఆదర్శపథగామి కావలెనని ఆ ఉద్యమ తాత్పర్యం. ఇతరులు చేయనిదే ఆంగ్లేయమాత్రం అట్లా చేయడం చాలమందికి నచ్చలేదు. ప్రాజ్ఞులు కొందరు రస్సెల్ మార్గాన్ని ఆక్షేపిస్తూ

—కొరవ 11-వ పేజీలో.

ఈవారంలో

# మనదేశం

## పాకిస్తాన్ కాల్పులు

కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖపై కల్లోలం సృష్టించడానికి పాకిస్తాన్ పాలకులు నిశ్చయించుకోవడం విచారకరమైన విషయం. నినాదాలు, ఉద్రేక ప్రసంగాలు, చివరికి పురదశదాటి ప్రత్యక్షంగా సైనిక బలప్రయోగానికి పూనుకున్నారు. సైనికదుస్తులను కాకుండా, మామూలు దుస్తులు వేసుకున్న పాకిస్తాన్ సైనికులు మరఫిరంగులతో యుద్ధవిరమణ రేఖలోని మెహేందర్ ప్రాంతంలో కాల్పులు సాగించి, ఐక్యరాజ్యసమితి అధికారులు దర్యాప్తుకు పూనుకున్నప్పుడు యీ కాల్పులు జరిపింది పౌరులేకాని తమ సైనికులు కాదని పాకిస్తాన్ బుకాయించింది. ఇదేవిధంగా యుద్ధవిరమణ రేఖపొడవునా సైనికబల ప్రయోగానికి పాకిస్తాన్ పూనుకోన్నా ఆశ్చర్యంలేదు. ఇంతేకాదు, కాశ్మీర్ విషయంలో భారత్‌పై మతయుద్ధం ప్రకటించాలనే నినాదాన్ని పాకిస్తాన్లో పునరుద్ధరిస్తున్నారు. కాశ్మీర్ విషయంలో ఏదో దుస్సాహసానికిదిగే ప్రయత్నంలోనే పాకి

—కొరవ 10-వ పేజీలో.

ప్రాధాన్యము
ప్రాధాన్యము
ప్రాధాన్యము

ఒకరు చాల జబ్బుగా ప్రమాదస్థితిలో వున్నారు ...
తక్షణం కబురు వెళ్ళాలి
దానిని "ప్రయారిటీ" టెలిగ్రాము ద్వారా పంపండి

జబ్బులు, ప్రమాదాలు, మరణాలు మొదలైన వార్తలను పంపడానికి 'ప్రయారిటీ' టెలిగ్రాము సౌకర్యం వున్నది.

ఎక్స్‌ప్రెస్, అర్జంట్ సందేశాలకంటే దీనికి అత్యధిక ప్రాధాన్య మివ్వబడుతుంది. మామూలు ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాముకు అయ్యే ఖర్చు మాత్రమే అవుతుంది.

ఇట్టి టెలిగ్రాముకు పంపుతున్నప్పుడు "ప్రయారిటీ" అని వ్రాయండి

మీ సౌకర్యంకోసం
మాతో సహకరించండి
తంతి – తపాలా శాఖ

DA 60/623

# ఎలక్షన్ సన్నాహాలు

* ఎన్నికల సంఘం చేస్తున్న వివిధ ఏర్పాట్లు
* రాజ్యసభ, కౌన్సిళ్ల మంత్రులకు ఆదేశం
* కాంగ్రెస్ అభ్యర్థిత్వాలకై ప్రాకులాట
* వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ పరిస్థితి

### ఫిబ్రవరి చివరివారంలో ఎన్నికలు

రాబోవు జనరల్ ఎన్నికలను 1962 ఫిబ్రవరి చివరివారంలో జరుపడానికి అనేక రాష్ట్రాలు అంగీకరించాయనీ, ఒకటిరెండు నెలలలో ఎన్నికలతేదీల విషయంలో తుది నిర్ణయం జరుగగలదని ప్రధాన ఎన్నికలఅధికారి శ్రీ కె. వి. కె. సుందరం ప్రకటించారు.

1957 లో ఓటర్లసంఖ్య 19.3 కోట్లుండగా యీసారి 21 కోట్లనుంచి వుంటారట.

పార్లమెంటు సీటుకు సంబంధించిన బ్యాలెట్ పత్రం తెలుపువర్ణంలో, అసెంబ్లీ బ్యాలట్ పేపరు గులాబీరంగు వర్ణంలో వుంటాయి. ఇంతకుముందు 20 లక్షల బ్యాలట్ పెట్టెలు వుపయోగపెట్టబడితే యీసారి 5 లక్షల బ్యాలట్ పెట్టెలు చాలునట.

ఓటర్లలిస్టులుగూడ తయారౌతున్నవి. ఆగష్టునుండి అక్టోబరులోగా ప్రకటింపబడుతాయి.

పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లుగూడ పూర్తయినట్లే. దేశం మొత్తంమీద పోలింగ్ అయిదు రోజుల్లో జరిగి, ఆ తర్వాత ఫలితాలన్నీ మూడు రోజులలో ప్రకటించబడతాయి. (1957 ఎన్నికలలో పోలింగు పూర్తిగావడానికి 19 రోజులు, ఎన్నికల ఫలితాల ప్రకటనకు 25 రోజులు పట్టింది)

దేశంలోని ఏ భాగంలో యింకా ఎన్నికలు జరుగవలసివున్నా మొత్తం ఫలితాలు ప్రకటించగూడదను కుంటున్నామనీ, ఒక ప్రాంతంలోని ఫలితాల ప్రభావం వేరొక ప్రాంత ప్రజలపై ప్రసరించకుండా వుండటానికే యిట్లా చేయడం జరుగుతుందనీ, అన్నిచోట్ల ఎన్నికలు పూర్తయినతర్వాతనే ఫలితాలు ప్రకటించబడుతాయని ప్రధాన ఎన్నికల అధికారి అన్నారు.

అఖిలభారత పార్టీలుగా పరిగణను పొందుతూ 15 రాజకీయపక్షాలనుండి ఎన్నికల సంఘానికి దరఖాస్తులు వచ్చాయనీ, లోహియా సోషలిస్టుపార్టీకి అఖిలభారత పరిగణన యిచ్చేవిషయం పరిశీలనలో వున్నదనీ, చాలపార్టీలు గత జనరల్ ఎన్నికల తరువాత వుద్భవించినవి కావడంవల్ల అఖిలభారత పరిగణన యివ్వదగిన పార్టీలన్నింటిని మదింపు వేయ్యడానికి ఎన్నికలసంఘం క్రొత్త సూత్రాన్ని రూపొందించవచ్చునని శ్రీ సుందరం అన్నారు.

### రాజ్యసభ, కౌన్సిళ్ల మంత్రులు యీసారి పోటీచేయాలె

రాజ్యసభ లేదా లెజిస్లేటివ్ కౌన్సిళ్లలో సభ్యులై ఆరేళ్లకుపైగా మంత్రులుగాను, ఉపమంత్రులుగాను వుంటున్నవారు వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీచేసితీరాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకటించారు. గ్రాడ్యుయేట్, స్థానికసంస్థల నియోజకవర్గాలనుంచి ఎన్నికైన కౌన్సిల్ సభ్యులకు మినహాయింపు యివ్వడం తటస్థించదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఎన్నికలలో పాల్గొనడంవల్ల ప్రజలతో దగ్గరసంబంధం ఏర్పడుతుందని, అ

—కొరవ 9-వ పేజీలో

# రైతులోకం

### వరిపైరు—ఉత్తరకృషి

నాట్లు తరువాత 4 లేక 6 వారాలకు వరిచేలలో ముఖ్యమైనది కలుపుతీత. కలుపు తీయని వరి, దేవుడులేని గుడి అని సామెతకదా. కలుపుతీతలో మొక్కలను వేళ్ళంటా పీకివేయడం మంచిది. అట్లాతీసిన గడ్డి గాదమును గట్లమీద పారవేయక మళ్ళలో తొక్కితే కొంత బలంచేస్తుంది. రాగాని తామరవంటి వాటిని మళ్ళనుంచి తీసివేయడం మంచిది. అసలు శ్రద్ధగా దమ్ముచేసి, గడ్డిగాదములను లోతుగా తొక్కివేసి, మెరకపల్లాలు లేకుండ మళ్ళను చదునుచేసి, నాటినప్పటినుండి విడువకుండా నీరుకడుతూవుంటే కలుపు అంతగా పెరగదు.

వరిపైరుకు నీరే ప్రాణం — పకాలంలో తగినంత నీరులభించాలి. నీటిముంపు వుండరాదు. నీరు తీసివేయదలచినపుడు పూర్తిగా పోవడానికి తగువీలుండాలి. చేలలోకల గూడా నీటికదలిక కొంతవరకు అవసరం.

నాటిన కొన్నివారాలవరకు గట్లఅంచులపై పీతలు వరిమొక్కలను కొరికివేస్తూ వుంటాయి. మడిలో నీరుకొంచెం ఎక్కువగా నిలిచేచోటే పీతలబెడద యెక్కువ. కనుక గట్ల అంచులపై గోరులు లేకుండా సమం చేయాలి. పీతలబెడద లేతగా నాటిన చేలలోనే. వీటికి కుండలను వుపయోగించాలి. కుండపై అంచులు నేలమట్టముగావుండునట్లుగా పాతి అందులో వేయించిన తవుడుతో చేసిన ముద్దలు పెట్టాలి. పీతలు కుండలోపడి పైకి రాలేవు. మరుసటిరోజు వాటినితీసి నిర్మూలించవచ్చు.

వరిమళ్లలో ఆకులుకొనలెండిపోయి చేనికి తాటాకురంగువస్తే అది తాటాకు తెగులని గుర్తించాలి. ఈ తెగులుపట్టిన ఆకుల చివర్లను తుంచివేసి, గమెక్సిన్ పొడిని ఎకరాకు 20 పౌనులచొప్పున చల్లి అరికట్టవచ్చు. అపిమ్మట ఆమోనియంసల్ఫేటు ఎరువువేసి చేను త్వరగా ఎదిగేట్టు చేయవచ్చు. కొంచెం ఘాటైన గమెక్సిన్ పొడి మిడుతలనుగూడా నశింపచేస్తుంది.

లేతచేలలో వరి పేలుపడి ఆకులరసం పీల్చడంచేత చేను ఎర్రబడి దిగజారిపోతుంది. దీనికి పాతనీరు తీసివేసి క్రొత్తనీరు పెడితే ఈ చీడ తగ్గవచ్చు. పొగాకుకాడల రసాన్ని నీటిలోకలిపి చల్లినా మంచిదే. బి. హెచ్. సి. 0.05 శాతం కలిపిన నీటిని చేనిపైచల్లితే ఈ చీడ నశిస్తుంది.

### మొక్కజొన్నపైరు రక్షణ

మొక్కజొన్నపైరులో కాండంతొలుచు పురుగు కన్పిస్తే ఒక కిరసనాయిలుడబ్బా నీటిలో రెండుఔన్సుల ఎండ్రిన్ కలిపి పిచికారీ చెయ్యాలి. ఎకరానికి 7–12 డబ్బాల మిశ్రమం చాలు. ఇలా రెండుసార్లు పిచికారీ చేస్తే పురుగు అదుపులోకి వస్తుంది.

### పొగనారుమడి

పొగనారు మడికట్టిన తరువాత యే చెత్తతోనైనా మడిని కాలిస్తే తెగుళ్లు నశించడమేగాక పొటాషు యేర్పడి మడి సారవంతమవుతుంది. ఒకవేళ పొగమొక్కల మొదళ్ళను కాలిస్తే వాటిని పూర్తిగా కాలనివ్వాలి. ఇటుకనేలల్లో మడి బిగిసేట్టు చేయడానికి ఏకని సన్నని పుల్లలుతెచ్చి మడిలో కాల్చాలి.

—కొరవ 9-వ పేజీలో.


THE CANARA BANKING CORPORATION Ltd.,

(Estd : 1906) (Regd. Office : UDIPI; S. I.)

Administrative Office : MANGALORE-1.

(A SCHEDULED BANK)

## కార్పొరేషన్ బ్యాంకు

డిపాజిట్లమీద యీ క్రింద పేర్కొనిన వడ్డీరేట్లిచ్చుటకు సంసిద్ధముగావుంది

| టరమ్ డిపాజిట్లు:- | | | ఏడాదికి నూటికి:- |
|---|---|---|---|
| 3 రోజులకు | ఆపైన | 30 రోజులకు | 3½ |
| 31 రోజులకు | ,, | 60 రోజులకు | 3¾ |
| 61 రోజులకు | ,, | 90 రోజులకు | 4 |
| 91 రోజులకు | ,, | 12 నెలలలోగా | 4¼ |
| 12 నెలలకు | ,, | 24 నెలలలోగా | 4½ |
| 24 నెలలకు | ,, | 48 నెలలలోగా | 4¾ |
| 48 నెలలకు | ,, | 60 నెలలలోగా | 5 |
| 5 సంవత్సరాల వజ్రోత్సవ డిపాజిట్లకు: | | | 5¼ |
| సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు: | | | 3 |

ఇంకా ఇతర వివరాలకు,

ఆంధ్రప్రదేశ్‌లోని మా బ్యాంకి యీ క్రింది బ్రాంచీలను కలసికోండి.

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ *

నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * తాడిపత్రి * చీరాల.

## ది కెనరా బ్యాంకింగు కార్పొరేషన్ లిమిటెడ్

(స్థాపితము : 1906) (రిజిస్టర్డు ఆఫీసు : ఉడిపి, సౌత్ఇండియా.)

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : మంగళూరు-1.

(షెడ్యూల్డు బ్యాంకు)

